www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

ఆదివారం16 -08- 2026
సంపుటి : 2 సంచిక : 109

ఆసిఫాబాద్ Asifabad | హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS

పేజీలు : 04
వెల: రూ.2.00

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



## ఎర్రకోటపై జేండా ఎగరేసిన ప్రధాని మోదీ

**వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ**

**తొలిసారిగా పూర్తిస్థాయి వందేమాతర గీతాలపన**

**పూలవర్షం కురిపించిన వాయుసేన హెలికాప్టర్లు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 15:** దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని దిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. దిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. అనంతరం జాతీయ గీతం 'జనగణమన'ను ఆలపించారు. ఆ సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాను మోసుకెళ్లాయి. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి



## మా సంక్షేమ ఆలోచనలో మానవీయత వుంది

**ప్రతి పథకంలో శాస్త్రీయ దృక్పథం ఉంది**

**సీఎం రేవంత్ రెడ్డి**

2వ పేజీలో...

**హైదరాబాద్,15:** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిరు గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి సందేశాన్నిచ్చారు. దేశ స్వాతంత్ర్య కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారుముఖ్యమంత్రి మాట్లాడుతూ గడిచిన రెండున్నరేండ్ల ప్రజా పాలనలో తెలంగాణ పునర్నిర్మాణానికి బలమైన పునాదులు వేశాం. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తాం. ఈ రెండున్నరేండ్లలో ప్రజా ప్రభుత్వం సాధించిన ప్రతి విజయంలో ప్రజలు, ఉద్యోగుల భాగస్వామ్యం ఉంది. ఇక ముందు కూడా భగవంతుడి ఆశీస్సులు, మీ అందరి సహకారంతో



## స్మార్ట్ రేషన్ కార్డులపై సీఎం, మంత్రుల ఫోటోలు ఎందుకు తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వం కాంగ్రెస్ ది

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ 15:** బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కర్నాటకలో సిద్ధిరామయ్య హయాంలో వందల కోట్లతో తయారు చేసిన స్మార్ట్ కార్డులన్నీ నిరుపయోగమయ్యాయి. సిద్దిరామయ్య పోయి డీకే శివకుమార్ సీఎంగా వచ్చారురేషన్ బియ్యం ఉచితంగా ఇచ్చేది మోదీ ప్రభుత్వమే కదా. తెలంగాణలో 57 లక్షల కార్డుదారులకు దాదాపు 2 కోట్ల మంది ఉచితంగా బియ్యం మోదీ ఇస్తోందిమరి మోదీ ఫోటో ఎందుకు పెట్టడం లేదుకేంద్రం ఇచ్చే బియ్యం మీకు అవసరం లేదా?సొమ్ము ఒకడిది సోకు ఇంకొకరిదా, దమ్ముంటే మోదీ ఇస్తున్న బియ్యం అవసరం లేదని కేంద్రానికి లేఖ రాసే దమ్ముందా బీఆర్ఎస్ పాలనలోనూ ఇదే పరిస్థితిపంచాయతీల అభివృద్ధికి కేంద్రం నిధులిస్తే..బీఆర్ఎస్ డ్రామాలాడిందిపీఎంఏవై ఇండ్లు ఇస్తే మేమే ఇచ్చామని గప్పాలు కొడుతున్నారుకేంద్రం ఏమీ ఇవ్వడం లేదని ఎదురుదాడి చేస్తున్నారు. బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది.

## చరిత్ర తెలుసుకుంటేనే ... భవిష్యత్ నిర్మాణం

**టిఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో కవిత**



**హైదరాబాద్,ఆగస్ట్15:** చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా

## ఎనిమిది దశాబ్దాలైనా ఆశించిన అభివృద్ధి జరగలేదు

**కేటీఆర్**



**హైదరాబాద్,15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్లో జాతీయ జెండాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎగురవేసారు. తరువాత పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భాషలు, సంస్కృతులు వేరైనా, భారతీయత అనే భావన మనందరినీ కలిపి ముందుకు నడిపిస్తోంది. 150 కోట్ల జనాభా కలిగిన దేశం మనది. స్వాతంత్ర్యం సాధించిన తరువాత దేశం బాగుపడాలని ఆనాటి సమరయోధులు ఆశించారు. కానీ,



2వ పేజీలో...

## జగ్గారెడ్డి హనుమంతుడి లాంటి వాడు సిఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

**సంగారెడ్డి,ఆగస్ట్15:** జగ్గారెడ్డి లాంటి ప్రజాప్రతినిధిని దూరం చేసుకోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టమని సిఎం రేవంత్ అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజల్లో ఉండే నేత జగ్గారెడ్డి అని ప్రశంసించారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగం ముగించే సమయంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై ప్రశంసలు కురిపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాముడైతే... జగ్గారెడ్డి హనుమంతుడులాంటి వారని వ్యాఖ్యానించారు.

## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

**89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం**

**బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానాలు**

**సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



2వ పేజీలో...

**సంగారెడ్డి,ఆగస్ట్15:** తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు

## డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**పాల్గోన్నను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



2వ పేజీలో...

**ఖమ్మం15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈరోజు ఖమ్మం కలెక్టరేట్లో లబ్ధిదారులకు అత్యున్నత సాంకేతికతతో కూడిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పంపిణీ చేసారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజల కోసమే పనిచేస్తున్న మన ప్రజా ప్రభుత్వం, తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తోంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచాం. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6



## మహబూబ్నగర్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జూపల్లి కృష్ణారావు మంత్రి**

2వ పేజీలో...

**మహబూబ్నగర్ జిల్లా15:** మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ కార్యాలయం పరేడ్ గ్రౌండ్స్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి. జూపల్లి కృష్ణారావు , దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు జాతీయ జెండాకు అభివందనం చేసి, జాతీయ గీతాన్ని ఆలపించి, పోలీసు సిబ్బంది నిర్వహించిన పరేడ్ను తిలకించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు



## వెల్లివిరిసిన దేశభక్తి -పొలాల్లో జాతీయజెండా ను ఆవిష్కరించిన కూలీలు

**చంద్రుగొండ 15:** గ్రామాలలో దేశ భక్తి వెల్లివిరుస్తుంది అనడానికి నిదర్శనంగా కూలీలు వరి పొలంలో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ భక్తిని చాటుకున్నారు. చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామం కు చెందిన కూలీలు ప్రతి రోజు వరి నాట్లు వేస్తూ ఉంటారు. దీనిలో భాగంగానే వరి నాట్లు వేయడానికి వెళ్లిన కూలీలు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వరి పొలంలో జాతీయ జెండాను ఏర్పాటు చేసుకుని జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలు ఆలపించి దేశభక్తిని ప్రదర్శించారు. దేశం అంటే కూలీలకు ఉన్న ప్రేమను చూసి పలువురు అభినందిస్తున్నారు..

జననినాదం
ఆదివారం 16 ఆగష్టు 2026

# మా సంక్షేమ ఆలోచనలో మానవీయత వుంది

మొదటిపేజీ తరువాయి...



రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం. తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం" అని పిలుపునిచ్చారు. నిరుపేదల ఆర్థిక పురోగతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ఒక స్పష్టమైన దార్శనికతతో విధ్వంసమైన తెలంగాణను పకడ్బంధీ ప్రణాళికలతో వికాసంవైపు నడిపించడానికి తీసుకున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి తన సందేశంలో సమగ్రంగా వివరించారు. "గడిచిన 32 నెలల్లో ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో నాలుగు కోట్ల ప్రజలకు భరోసా ఇచ్చింది. అన్ని రంగాల్లో అభివృద్ధిని వేగవంతం చేసింది. సామాజిక న్యాయంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించింది. భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సాంకేతికత, నైపుణ్యాలపై బలమైన పునాదులు వేసింది. సాధించిన విజయాల పునాదిపై తెలంగాణను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బృహత్తర సంకల్పమే తెలంగాణ రైజింగ్-2047. ఈ 32 నెలల కృషి ఇప్పుడు ఫలితాల్లో కనిపిస్తోంది. ఆర్బీఐ తాజా గణాంకాల ప్రకారం 2025-26లో మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 4,18,931. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం దాదాపు 91 శాతం అధికంగా ఉంది. మన ఆర్థిక వ్యవస్థ బలాన్ని చాటిచెప్పే గొప్ప విజయం ఇదని అన్నారు. మా ప్రభుత్వంలో సంక్షేమాన్ని ఆర్థిక కోణంలోనో, ఖర్చు పెట్టిన రూపాయలతోనో లెక్క కట్టడం లేదు. మా సంక్షేమ ఆలోచనలో మానవీయత ఉంది. పేదవాడి పట్ల బాధ్యత ఉంది. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపన ఉంది. వారికి ఆరోగ్యవంతమైన జీవితాలను అందించే ప్రయత్నం ఉంది. ఆత్మగౌరవంతో కూడిన జీవన విధానాన్ని అందించే సంకల్పం ఉంది. ప్రతి పథకంలో శాస్త్రీయ దృక్పథం ఉంది. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని మా ప్రభుత్వం గట్టిగా నమ్ముతుంది. రైతుల కష్టాలు తీర్చి వ్యవసాయాన్ని పండగ చేయాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చింది. వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో మన తెలంగాణ పంజాబ్ను దాటేసింది. దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా సాధించే విషయంలో రాజీపడేది లేదు. అటు తుమ్మిడిహెట్టి నుంచి ఇటు పాలమూరు వరకు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నాం. తొలి దశలో4.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు 43 లక్షల మందికి సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తున్నాం. పన్నెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కనీస వేతనాల సవరణను ప్రజా ప్రభుత్వం ఆమోదించింది. సుమారు కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం కల్పించాం. దేశంలోనే ఆదర్శవంతంగా గిగ్ కార్మికుల సంక్షేమ చట్టం అమల్లోకి తెచ్చాం. విద్యారంగంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు స్పష్టమైన ఫలితాలు ఇస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరుకుందని అన్నారు. ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. గోషామహల్లో రెండువేల పడకల నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టాం. వరంగల్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు సనత్నగర్, అల్వాల్, ఎల్బీనగర్లో మూడు టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాం. 9 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించాం. 8 మెడికల్ కాలేజీలకు కొత్త భవనాలను నిర్మిస్తున్నాం. కొత్తగా 16 నర్సింగ్ కాలేజీలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు 28 పారా మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. డ్రగ్స్, ఆహార కల్తీపై ఉక్కుపాదం మోపుతున్నాం. డ్రగ్స్ ముప్పు, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు కొత్తగా టీజీ సేఫ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. టీజీ సేఫ్ ఆహార కల్తీ నియంత్రణ, డ్రగ్స్ నియంత్రణను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తున్నాం. ప్రత్యేక లీగల్, ల్యాబొరేటరీ, ఎన్ఫోర్స్మెంట్ విభాగాల సమన్వయంతో విస్తృత తనిఖీలు చేసి కల్తీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటాం.

ప్రజా ప్రభుత్వ విజయాల్లో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు కీలక భాగస్వాములు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం నుంచి సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుడికి చేర్చడం వరకు... పెట్టుబడులను ఆకర్షించడం నుంచి అన్ని రంగాల్లో ప్రభుత్వ సేవలను విస్తరించడం వరకు ఉద్యోగులు, అధికారులు సహకారం కీలకమని అన్నారు.

తెలంగాణ పోటీ ఇతర రాష్ట్రాలతో కాదు. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడుతోంది. అందుకే ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు కార్యాచరణ మొదలు పెట్టాం. ప్రజా పాలనలో జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు తెలంగాణపై నమ్మకం పెరిగింది. బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్లో బిజినెస్ ఎంట్రీ, కన్స్ట్రక్షన్ పర్మిట్ ఎనేబ్లర్స్, సర్వీస్ సెక్టార్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో తెలంగాణ టాప్ అచీవర్గా నిలవడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది కూడా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెబుతాం. ఐటీ రంగంలో తెలంగాణ దూసుకెళుతోంది. 2025-26లో తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయి. ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12.14 లక్షలకు పెరిగాయి. హైదరాబాద్లో ఇప్పుడు 355కి పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు పని చేస్తున్నాయి. 2026లో కొత్తగా 40 గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు హైదరాబాద్కు వచ్చాయని వెల్లడించారు. డేటా సెంటర్లు, క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో తెలంగాణ దేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న గమ్యస్థానాల్లో ఒకటిగా మారింది. అమెజాన్ కంపెనీ తెలంగాణలో అదనంగా 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రకటించింది. భారత్ ఫ్యూచర్ సిటీ, చందన్వెల్లి ప్రాంతాల్లో దేశంలోని అతిపెద్ద హైపర్స్కేల్, ఏఐ-రెడీ క్లౌడ్ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్లలో ఒకటి రూపుదిద్దుకుంటోంది. భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయి. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం. మూసీ పరీవాహకన ప్రాంత ప్రజలు పెద్దమనసులో అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి నష్టం, కష్టం రానివ్వమని అన్నారు. ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి సాధించాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నాం. దైవం ఆశీస్సులతో పాటు మీ అందరి ఆశీస్సులు తోడైతే మరిన్ని విజయాలు సాధిస్తాం.." అని ముఖ్యమంత్రి సవివరమైన సందేశమిచ్చారు.

# ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలోనే జాతీయ గీతం 'జన గణ మన'తో పాటు వందేమాతరానికి ప్రభుత్వం సమాన హోదా కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం.. 'వందేమాతరం'ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు. స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ సెర్చ్ ఇంజిన్ సంస్థ గూగుల్ ప్రత్యేక డూడుల్ను రూపొందించింది. ఇది భారతీయ వస్త్ర కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, వైవిధ్యాన్ని చాటిచెబుతోంది. 22 విభిన్న ప్రాంతీయ వస్త్ర సంప్రదాయాలను తెలియజేసే డిజైన్లు అందులో కనిపిస్తున్నాయి. చేతితో నేసిన ఈ వస్త్రాల డూడుల్ దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు, రైతులు, బ్లాక్-ప్రింటర్ల సామూహిక శ్రమను ప్రతిబింబిస్తోంది. జెండా ఎగురవేయడానికి ముందు ప్రధాని మోదీ రాజ్ ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రకోట వద్ద గౌరవవందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలు ప్రారంభమైన సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. స్వాతంత్య దినోత్సవం రోజున మోదీ జెండా ఎగురవేయడం ఇది 13వసారి కావడం విశేషం. జెండా ఎగురవేసిన అనంతరం ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ రోజు మనమంతా 80వ స్వాతంత్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ప్రతి హృదయంలో 'వందేమాతరం' ధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం రెపరెపలా డుతోంది. కొత్త తీర్మానాలతో సరికొత్త ఉత్సాహంతో దేశం ముందుకు సాగుతోంది. గతంలో ఐదు బలహీన దేశాల జాబితాలో ఉన్న భారత్.. 12 ఏళ్ల తర్వాత ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా మారింది' అని మోదీ అన్నారు.

## జగ్గారెడ్డి హనుమంతుడి లాంటి వాడు

మొదటిపేజీ తరువాయి

ఓడిపోయినా ప్రజల మధ్య జగ్గారెడ్డి తిరుగుతున్నారంటూ ప్రశంసించారు. రూ.వెయ్యి కోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకరు. ఆయన్ను ఓడించడం మీ దురదృష్టం. కుటుంబాన్ని కూడా వదిలేసి ప్రజల కోసం తిరిగే నేత. నాయకులకు మార్కులు వేస్తే.. నాకన్నా మంచి మార్కులు జగ్గారెడ్డికే వస్తాయి. ఇక్కడేం జరుగుతుందో నాకు తెలియదు గానీ.. జగ్గారెడ్డి ప్రజాజీవితంలో ఉండాలి'అని సీఎం వ్యాఖ్యానించారు. తెలిపారు నిరంతర బిఆర్ఎస్ మేడిగడ్డ తెలంగాణ ఖాతాల్లో చరిత్రలో పదేళ్ల కాంగ్రెస్ తెచ్చింద అన్నారు. బియ్యాని వచ్చాక చేస్తున్నా చేస్తోంద గుర్తుండి. ఇవ్వలేదు రేషన్లో కానీ, కా మనిషికి రాష్ట్రంలో పరిశీలిం కుటుంబా రేషన్ కా దేశంలో మూడు

## డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మొదటిపేజీ తరువాయి...

కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం. పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.

## మహబూబ్నగర్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మొదటిపేజీ తరువాయి...

అందిస్తున్న సేవలను అధికారులు ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు వివరించారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను వీక్షించారు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ శాఖల సేవలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన పోలీసు పరేడ్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తదనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఎస్పీ వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, పురస్కారాలను అందజేశారు.

## చరిత్ర తెలుసుకుంటేనే...భవిష్యత్ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచనా విధానాన్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇంగ్లీష్ మాట్లాడిన వాళ్లే గొప్ప అన్నట్లుగా చూస్తున్నారని.. తెలుగు భాష మాట్లాడితే తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. 'తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా ప్రచారం చేసి మనలో మనల్ని శత్రువులను చేశారు' అని అన్నారు. ఆనాటి బ్రిటీష్ వాళ్ల పరిపాలన, ఆలోచనా విధానాన్ని వీడాలని కవిత పేర్కొన్నారు.

# ఎనిమిది దశాబ్దాలైనా ఆశించిన అభివృద్ధి జరగలేదు

మొదటిపేజీ తరువాయి...

ఎనిమిది దశాబ్దాలైనా వాళ్లు ఆశించిన అభివృద్ధి జరగలేదని అన్నారు. మన దేశంలో రోడ్లు, కరెంట్, నీళ్లు, పాఠశాల సౌకర్యం లేని గ్రామాలు ఇంకా ఉండటం బాధాకరం. సాగునీటి సమస్యతో నేటికీ రైతులు అల్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ పాలకులు జాతిపిత మహాత్మా గాంధీ గారిని అవమానిస్తున్నారు. భారతదేశంలో ప్రతి ఎకరానికి సాగునీళ్లు అందాలని కేసీఆర్ ఆకాంక్షించారు. దేశంలో 70 వేల టీఎంసీల నీళ్లు అందుబాటులో ఉన్నా వాటిని వాడుకోవడంలో పాలకులు విఫలమయ్యారు. 40 ఏళ్లలో చైనా ఎక్కడి నుంచి ఎక్కడికి ఎదిగిందో మన కళ్లముందే ఉంది. మనకు చైనా కన్నా ఎక్కువ వనరులు ఉన్నాయి. కానీ.. పరిపాలించే వారికి దేశం గూర్చి అవగాహన లేకపోవడం వల్లే ఈ సమస్య. మన కంటే బలహీనంగా ఉన్న దేశాలతో పోల్చి మభ్యపెడుతున్నారు. మనం శ్రీలంక కంటే గొప్పగా లేము. దేశం బాగుపడాలంటే మన ఇంటి నుంచే పని ప్రారంభం కావాలి. తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తి ఈరోజు ముఖ్యమంత్రి అయ్యాడు. ఆయనకు తెలంగాణ అభివృద్ధిపై ఏం ఆలోచన ఉంటుంది.. ఆయన ఏనాడూ జై తెలంగాణ అనలేదు. కల్యాణలక్ష్మిపై కౌంటర్ దాఖలు చేసే టైమ్ కూడా ఈ ప్రభుత్వానికి లేదా? కాంగ్రెస్ 60 ఏళ్ల కాలంలో కరెంట్ లేదు.. కేసీఆర్ గారు రాగానే 24 గంటల విద్యుత్ ఇచ్చారు. ఇవాళ పల్లె నుంచి పట్నం దాకా ప్రజలంతా కేసీఆర్ గారి పాలనను గుర్తుచేసుకుంటున్నారు. హైదరాబాద్ మహానగరంలో మళ్లీ కరెంట్ కూడా ఉండటం లేదు. కేంద్రం డబుల్ ఇంజన్ సర్కార్ అంటోంది. బీఆర్ఎస్ పాలనలో.. తెలంగాణ సింగిల్ ఇంజన్ అన్నింటికన్నా వేగంగా దూసుకుపోయింది. 18 గంటలు పని చేస్తున్నామని రేవంత్ అంటున్నాడు. వాళ్ల అనుముల అన్నదమ్ములను అదానీ స్థాయికి తీసుకుపోవడానికా తెలివి లేని వాళ్లు తెలంగాణ దివాళా తీసింది అంటున్నారు. త్వరలో జిల్లాల్లో పార్టీ యాక్టివిటీ పెంచుదాం ప్రతి రోజు కార్యక్రమాలు చేద్దాం.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుందాం.. ఒకనాడు టీఆర్ఎస్ కార్యాలయానికి భవనాలు అద్దెకు ఇవ్వడానికి భయపడ్డారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇచ్చిన జలదృశ్యం నుంచే మన పార్టీ ప్రస్థానం మొదలైంది. మన పార్టీ కేంద్ర కార్యాలయం



తెలంగాణ భవన్ కట్టి సరిగ్గా 20 ఏళ్లు. తెలంగాణ ఉద్యమానికి, ప్రజలకు నిరంతరం స్ఫూర్తినివ్వాలనే ఉద్దేశంతో కేసీఆర్ గారి ఆలోచన మేరకు ఈ అద్భుత నిర్మాణం జరిగింది. ఈ భవనం తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక. ఈ భవన నిర్మాణంలో శ్రమించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. తెలంగాణ రాష్ట్రం మళ్లీ పట్టాలెక్కుతుంది. జాతి నిర్మాణానికి మనమంతా పునరంకితమవుదామని అన్నారు.

# జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



**మహబూబ్ నగర్ 15:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జోన్?ఎవివ జోగులాంబ డీఐజీ కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయం మరియు ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.జానకి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజానికి సవాల్గా మారుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గారు సూచించారు. సైబర్ మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్లకు స్పందించవద్దని, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును, కుటుంబాల భద్రతను, సమాజ ప్రగతిని తీవ్రంగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రజలు మరియు పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సహకారంతో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వంటి సామాజిక సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొని, సురక్షితమైన మరియు నేర రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, యా రుక్మిణీ బాయి, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీలోని నేతలు పదే పదే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. ఃఖా హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి వాటినే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు చరిత్రలో పండుగలా గుర్తుండిపోతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త కార్డులు ఇచ్చాం. గతంలో రేషన్లో దొడ్డు బియ్యం వచ్చేవి. ఆ బియ్యాన్ని 80 శాతం మంది తినేవారు కాదు. కానీ, కాంగ్రెస్ సర్కార్ వచ్చాక సన్నబియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొంటున్నాం. మనిషికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వడం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి అర్హతలను పరిశీలించి కార్డులు ఇస్తాం అని ఉత్తమ్ తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే కుటుంబానికి గౌరవమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే ఆహార భద్రత, ప్రభుత్వం ఇచ్చే ఒక గుర్తింపు అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు ఇక్కడ అమలు చేస్తున్నామని, నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు.

## ఆర్టీసీ బస్సు లో ప్రయాణించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' పథకం ఏడాది పూర్తైన సందర్భంగా 'స్త్రీ శక్తికి సంవత్సరం- రెట్టింపైన ఆత్మగౌరవం' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. స్వాతంత్ర్య వేడుకల అనంతరం పరేడ్ గ్రౌండ్ నుంచి క్యాంప్ కార్యాలయం వరకూ పల్లె వెలుగు బస్సులో మహిళలతో కలిసి సీఎం ప్రయాణించారు. పథకంతో చేకూరుతున్న లబ్ధిని గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు.

జననినాదం
ఆదివారం 16 ఆగష్టు 2026

# ఆసిఫాబాద్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఎగురవేసిన డిప్యూటీ చైర్మన్ డా,, బండ ప్రకాష్**

**దేశభక్తి నృత్యాలు, ప్రశంసా పత్రాల ప్రదానం**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 15:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవం వేడుకలకు తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ డా॥ బండ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం డిప్యూటీ చైర్మన్ పోలీసుల వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నితిక పంత్, జిల్లా ఎస్పీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, జిల్లా అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా పాఠశాల, కళాశాల విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలతో అలరించారు. పరేడ్ లో వివిధ శాఖల బృందాలు ప్రదర్శనలు ఇచ్చాయి. అనంతరం విద్య, వైద్యం, పోలీస్, ఇతర వివిధ రంగాల్లో విశేష సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు డిప్యూటీ చైర్మన్ డా,, బండ ప్రకాష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, అందజేశారు. జాతీయ సమైక్యతను చాటుతూ జరిగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# కలెక్టరేట్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కే. హరిత**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 15:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 8:30 గంటలకు జిల్లా కలెక్టర్ కే. హరిత జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతీయ గీతం ఆలపించిన అనంతరం కలెక్టర్ అధికారులు, సిబ్బంది, ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మర్మట్ యువరాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కే. హరిత మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజలకు పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ రంగాల్లో విశేష సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు, విద్యార్థులకు అభినందించారు... కార్యక్రమం దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు

**డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 15:** అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తామని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ కె.హరిత, శాసనమండలి సభ్యుడు దండే విఠల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి బండ ప్రకాశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారుడు స్మార్ట్ కార్డు ద్వారా రేషన్ సరుకులు పొందాలన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సూచించారు. స్మార్ట్ కార్డులోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకునే అవకాశం ఉందన్నారు. 1.64 లక్షల మంది లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కె.హరిత మాట్లాడుతూ జిల్లాలో 1,64,939 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. చౌకధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న సన్నబియ్యం అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుడు రేషన్ బియ్యాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. శాసనమండలి సభ్యుడు దండే విఠల్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. అనేక సంక్షేమ పథకాలకు ఈ కార్డు ప్రామాణికంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ రేషన్ కార్డుదారులందరికీ స్మార్ట్ కార్డులు అందించడం సంతోషకరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి దానరి వేణు, ఆర్డీవోలు లోకేశ్వర్‌రావు, చెన్నూరి కిష్టయ్య, తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి



**జననినాదం,వాంకిడి,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 15:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యుత్ శాఖ రిటైర్డ్ ఎస్ఈ (హైదరాబాద్) కల్లూరి దిలీప్‌కుమార్ అన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రీన్‌వుడ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్‌లోని సుమారు 700 మంది, గ్రీన్‌వుడ్ పాఠశాలలోని 600 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దిలీప్‌కుమార్ మాట్లాడుతూ.. నేటి బాలబాలికలే రేపటి దేశ భవిష్యత్తుకు పౌరులని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతోపాటు మంచి విలువలను అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సత్యసాయి ట్రస్ట్ చైర్మన్ గాదె అనిల్‌కుమార్, లక్ష్మణ సేవాసదన్ వెల్ఫేర్ సొసైటీ (ఎన్‌జీవో) చైర్మన్ గాదె అవినాష్, వైస్ చైర్మన్ డాక్టర్ అశోక్ మహుల్కర్, వాంకిడి మాజీ సర్పంచ్ బండే తుకారాం, సర్పంచ్ చునార్కర్ సతీష్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు నటరాజ్, గ్రీన్‌వుడ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రపాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో సావర్‌ఖేడ్‌కు ఐఎస్ఓ సర్టిఫికెట్

**పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణకు గుర్తింపు**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగష్టు 15:** పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో సావర్‌ఖేడ్ గ్రామం ప్రత్యేక గుర్తింపు సాధించింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలతో గ్రామానికి ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించింది. స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శాసన మండలి చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ కావుడే తులసిరాం ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో మెరుగైన ప్రమాణాలు పాటించినందుకు ఈ గుర్తింపు దక్కింది. గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఐఎస్ఓ గుర్తింపు సాధ్యమైందని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావుడే తులసిరాం, ఉప సర్పంచ్ దేవ్ రావు, కార్యదర్శి వాజీద్, హెచ్ఎం రంగయ్య, వార్డు సభ్యులు శంకర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రజలు, సిబ్బందిని అభినందించారు. ఐఎస్ఓ సర్టిఫికెట్ సాధించిన సావర్‌ఖేడ్ గ్రామం జిల్లాలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# తుకారాం మృతి జర్నలిజం రంగానికి తీరని లోటు

**ఆత్రం సుగుణక్క నివాళి**





**జననినాదం,సిర్పూర్(యు),ఆగష్టు 15:** సీనియర్ జర్నలిస్టు ఆత్రం తుకారాం మృతి జర్నలిజం రంగానికి, ఆదివాసీ ప్రాంతానికి తీరని లోటని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. శుక్రవారం అర్ధరాత్రి తుకారాం మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆమె శనివారం సిర్పూర్(యు) మండల కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీర శ్యామ్‌నాయక్‌తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. కెరమెరి లో ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టుగా పనిచేసిన తుకారాం మారుమూల గిరిజన గ్రామాల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆదివాసీల సమస్యలు, వారి హక్కులు, ఇబ్బందులను తన కలం ద్వారా సమాజం దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. వార్తల కోసం మారుమూల అటవీ ప్రాంతాలకు వెళ్లి ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తుకారాం మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆమె.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్‌రావు, సిర్పూర్(యు) కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆత్రం శంకర్, కెరమెరి మండల అధ్యక్షుడు మొహమ్మద్ సుజాయిత్ ఖాన్, ఇందిరా ఫెలోషిప్ జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిర, డీసీసీ కార్యవర్గ సభ్యులు పెందోర్ ప్రకాశ్, సుద్దాల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ ఆత్రం లచ్చు, సర్పంచులు ఉయిక చందన్‌శావ్, ఆత్రం శేషునారాయణ, మాజీ ఎంపీటీసీ సిడం తిరుపతి, సీనియర్ నాయకులు జగన్నాథ్‌రావు, మేశ్రం అంబాజీరావు, కోవ బాధిరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు**





**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 15:** భారతదేశ స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం, తెలంగాణ గీతాలాపనలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి సందేశాన్ని అందించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. జిల్లాలోని 892 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 100 కోట్ల 10 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కును మంచిర్యాల జిల్లా సమాఖ్య సభ్యులకు అందజేశారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకంలో 18 మంది లబ్ధిదారులకు 46 లక్షల 72 వేల 346 రూపాయల చెక్కును అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వేడుకలకు హాజరైన అధికారులు, ప్రముఖులు, మీడియా, ప్రజల కొరకు గ్యాలరీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం ఇతర కార్యక్రమాల ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే దేశ భవిష్యత్తుకు బాటసారులు

**ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రాజేశ్వర్**

**పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**జననినాదం,సిర్పూర్(యు),ఆగష్టు 15:** విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి దేశ సేవకు అంకితం కావాలని పాములవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రాజేశ్వర్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు.. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, పరిశుభ్రత, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో బోధిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి, వారికి అర్థమయ్యే రీతిలో కృత్యాధార బోధన అందిస్తున్నామన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సామర్థ్యాన్ని పెంచేందుకు అదనపు సమయం కేటాయిస్తున్నమని, ఆటలు, పాటలు, కథలు, బోధనాభ్యసన సామగ్రి, వివిధ కార్యకలాపాల ద్వారా విద్యార్థుల్లో ఆసక్తిని పెంచుతూ ఆనందదాయకమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు, ఆరోగ్యం, పరిశుభ్రత, మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ పిల్లల చదువు, ప్రవర్తనలో పురోగతిని తెలియజేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల అంకితభావానికి తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి తోడైతే పాఠశాల మరింత అభివృద్ధి చెందుతుందని రాజేశ్వర్ అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టేకం శాంతాబాయి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వీడీసీ చైర్మన్ పెందోర్ శంకర్, బీజేపీ మండల అధ్యక్షుడు మానిక్‌రావ్, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, మహిళలు, యువత, ఉపాధ్యాయులు మేస్రం మంజుల, కనక కైలాష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు భద్రతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు





**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 15:** ప్రజలకు మరింత పారదర్శకంగా, అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు క్యూఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి బ్రహ్మారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్ లతో కలిసి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు దూసుకెళ్తుందని తెలిపారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఈ విజయంలో జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల కృషి అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ క్రమంలో మంచిర్యాల జిల్లాలో లబ్ధిదారులకు కార్డులు అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు ప్రాథమిక సౌకర్యాల కోసం ఇబ్బందులు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని, ర్యాంకింగ్‌లో 2వ స్థానంలో, విద్యార్థుల నమోదు విషయంలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణం అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1 కోటి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నామని, కొత్త సాంకేతికతతో రూపొందించిన ఈ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలులో స్మార్ట్ కార్డులు కీలకంగా మారనున్నాయని, రాష్ట్రంలో ప్రజాపాలన నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్‌తో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా 100 మంది లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులు ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తోందని, రైతులు పండించిన సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో నూతనంగా 40 వేల 456 రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, రేషన్ కార్డు ద్వారా అర్హులైన లబ్ధిదారులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సాంకేతికత ఆధారంగా సేవలు అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. అట్టడుగు వర్గాల ప్రజలకు ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వ పథకాలు అందించేందుకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించడం జరిగిందని తెలిపారు. సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కొనసాగింపుగా మంచిర్యాల జిల్లాలో 100 మంది లబ్ధిదారులకు కార్డులను అందించడం జరిగిందని, మండలాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు, మహిళలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, మంచిర్యాల నియోజకవర్గంలో పంటల ఉత్పత్తి ఊహించని విధంగా పెరిగిందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి వృద్ధాప్య పెన్షన్ మినహా ఇతర కేటగిరీలకు ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు జారీ చేయడమే కాకుండా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రజలు, రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, వేగంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అర్హులకు అందజేయడంలో స్మార్ట్ రేషన్ కార్డులు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 15:** సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మంచిర్యాలలోని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మందమర్రి, నస్పూర్ శాఖల సీనియర్ మేనేజర్లు రమేష్, భోగే సాగర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని, రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. రక్తదాన కార్యక్రమంలో ప్రజలకు రక్తదానంపై అవగాహన కల్పించడం జరిగిందని, ఈ రక్తదాన శిబిరంలో 23 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో రక్తం అవసరమైన వారికి సహాయ పడటంతో పాటు, విలువైన ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలను స్మరించుకోవాలి

## బీజేపీ మండల అధ్యక్షుడు సారా రమేష్‌గౌడ్



**జననినాదం,తిర్యాణి 15:** దేశ సమైక్యత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం సైనికులు చేస్తున్న త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు సారా రమేష్‌గౌడ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలు చేతపట్టుకొని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' నినాదాలు చేశారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ




**జననినాదం,తిర్యాణి 15:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలుర పాఠశాలలో శనివారం నవకుషి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 180 మంది విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు బ్యాగులను అందజేసినట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు జితేందర్‌కుమార్, అబ్దుల్ ఇమ్రాన్, అరవింద్ సోనీ, రాకేష్, అనిల్‌కుమార్, పీటీ గుండం లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## మండలవ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జననినాదం,తిర్యాణి 15:** మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, ఆయా పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ సందడి చేశారు. పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వక్తలు గుర్తుచేశారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంతో పాటు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పల్లెల్లో చిన్నారుల నుంచి పెద్దల వరకు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.





**జననినాదం సిర్పూర్(యు) 15:** మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో 15 ఆగష్టు 80 వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలో తహశీల్దార్‌కార్యలయంలో త్రీవర్ణపతకాన్ని డిప్యూటి తహసీల్దార్ మండల పరిషత్ కార్యలయం ఎంపిడివో,రవిందర్,గ్రామపంచాయతిలో కార్యలయంలోసర్పంచ్ ఆత్రం ఓంప్రకాష్,ఆసుపత్రిలలో వైద్యధికారి ఉదయ్‌కిరణ్ పోలీస్‌స్టేషన్‌లోఎస్ఐ, పోస్టుఆఫీస్‌లో, జిల్లాపరిషత్‌పాఠశాలలో సుధాకర్, ఐకెపి కార్యలయంలో ఎపిఎం మోడల్ స్కూల్‌లలో పిన్సిపల్ వెంకట్‌స్వామి,తెలంగాణ బ్యాంక్‌లో మేనేజర్,15గ్రామపంచాయతిలోనిసర్పంచ్‌లు జెండాలను ఆవిష్కరించారు. అనతరం తహశీల్దార్‌కు పోలిసు గౌవర వందన స్వీకరణ తీసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమీటి చైర్మన్ ఆత్రం భగవంతరావ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు, మాజీ ఎంపిపి తోడసం భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ పెందోర్ రాయు, వార్డు మెంబర్‌లు దేవిదాష్, కోతురి ఆంధ్రయ్య, ఆత్రం ఆనంద్‌రావు,పంచాయతి కార్యదర్శి అవినాష్ గ్రామస్తులు పాల్గోన్నారు.

# ఉట్నూర్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జననినాదం, సిర్పూర్(యు) 15:** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఉట్నూర్ ఐటీడీఏ సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటీడీఏ పీవో మంద మకరందు అదనపు డీఎంహెచ్ఓ మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న అధికారులను, సిబ్బందిని ప్రశంసా పత్రాలతో సత్కరించారు. సిర్పూర్(యు) మండకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు,తోపాటు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి ఉదయ్‌కిరణ్ ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాలని, వారి త్యాగాల వల్లే దేశం ఈరోజు స్వేచ్ఛాసౌభాగ్యం అనుభవిస్తోందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం అధికారులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పోలీసులు

బద్వేలు 15: బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి వేడుకల్లో వివిధ పార్టీల రాజకీయ నాయకులు అధికారులు పోలీసులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఈ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. విద్యార్థులు జాతీయ జెండాలు చేత పట్టుకొని బద్వేలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ ఆర్డీఓ బద్వేల్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారి ఏ. చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మునిసిపల్ కమిషనర్ యం. కృష్ణ సి.సుమన్ రెడ్డి , మున్సిపల్ మేనేజర్ బి. హరినాథ్ రెవెన్యూ ఆఫీసర్ గంగారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ ఇంచార్జ్ జి.రమణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, ప్రజాసేవ వంటి అంశాల్లో సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పురపాలక సంఘంలోని వివిధ విభాగాల అధికారులు, స్వర్ణ వార్డు సిబ్బంది, మెప్మా కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. దేశభక్తి, జాతీయ సమైక్యత మరియు ప్రజాసేవా స్ఫూర్తితో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# తుకారామ్ సేవలు చిరస్మరణీయం

## కుటుంబానికి అండగా ఉంటాం

## టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్



**జననినాదం,సిర్పూర్(యు) 15:** ఏజెన్సీ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, జర్నలిజానికి ఆత్రం తుకారామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. కేరమెరి మండల సీనియర్ ఆదివాసీ జర్నలిస్టు, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు తుకారామ్ శుక్రవారం రాత్రి అకాల మరణం చెందడంతో శనివారం సిర్పూర్(యు)లోని ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తుకారామ్ కుటుంబానికి టీయూడబ్ల్యూజే--ఐజేయూ అండగా ఉంటుందని రహమాన్ భరోసా ఇచ్చారు. తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా కుటుంబానికి అందాల్సిన ఎక్స్‌గ్రేషియా కోసం మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఐజేయూ సీనియర్ నాయకుడు నగునూరి శేఖర్ సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్, సంఘం నాయకులు తారు, నరేందర్, మేకల శ్రీనివాస్, రాధాకృష్ణ చారి, ఎజాస్ అహ్మద్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460